Regd No N. 44
M. 3813

నిజపత్రికలు ౧౦

గోలకొండ పత్రిక

ప్రతిసోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక 103429

సంపుటము ౧౫ ● హైద్రాబాదు దక్కను తా. క. ౧౦౬౯ తారణ సం. చైత్ర బ. ౨ [౬-౪-౧౯౪౪] సోమవారము సంచిక ౬౧

కొహీమావద్ద జపానుసేనల సంరంభము

ఇంఫాల్‌కు ౧౦ మైళ్లదూరములో శత్రువుల అలికిడి

ఎటునుండి వచ్చినా మర్దనతప్పదు

ఈమధ్య మూడునాలుగు దినములలో [illegible] జపాను ముఖ్యదళాలు ఇంఫాల్ కొ[illegible] రోడ్డుపైన తామ యిదివరకుపట్టుకొన్న సు[illegible] పొడుగు రోడ్డును రక్షించుకొంటు[illegible] క్రొత్త ఆక్రమణ చేయాలెనని ప్రయ[illegible] చేసి విఫలమైనవి. రోడ్డుకు పశ్చిమంగాయుండే కొద్ది ప్రదేశాలలో శత్రువులు ప్రవేశించినారు. శత్రు సైన్యాలు మాత్రము కొహీమాపై దాడిచేయవలె యునని ప్రయత్నముతో యున్నట్లు కనబడుచున్నది. కాని వాస్తవమేమా! యివన్నిపట్టికొరికలు ఇంఫాల్ ఎటువంటి దుర్భేద్యమైన ప్రదేశమో! కొంచె మించుమించుగా కొహీమాగూడా అటువంటిదే. అయినప్పటికి కొహీమావద్ద శత్రువులకు కొద్ది అనుకూలములు లేకపోలేదు. అందుకనే జపానునక్కలు అక్కడ పొందికూర్చున్నవి. ఇంఫాల్‌కు ౧౦ మైళ్ళదూరములో జపానువారి కొన్ని చిన్నచిన్నదళాలు తిరుగుచున్నవి. ఇంఫాల్ మైదానముచాలా పెద్దది. అచటికివచ్చి శత్రుసేనలు తలపడకపోవని అనుకుంటే వారుదాన్ని తొలగ చేసుకొనే చెప్పుతున్నారు. మొత్తముమీద కొహీమావద్ద ఒక గొప్పయుద్ధము త్వరలోనే జరుగు నట్లున్నది. అందులో జపానుకు కాయశుద్ధిమాత్రము తప్పక జరుగగలదని మన యుద్ధప్రముఖుల అభిప్రాయము. చిన్నచిన్న పోరాటాల్లో మన గస్తీదళాలు అప్పుడే పైచేయి చూపిస్తున్నవి.

మన ౧౭వదళము బర్మారంగములో దక్షిణమున టెడ్డింవద్ద జపానుసేనలతో పోరి తుదకు వెనుకకుతగ్గి, అక్కడికి ౧౬౦ మైళ్ళు ఉత్తరముగా యున్న ఇంఫాల్ రంగమునకు బయలుదేర రోడ్డు పొడుగునా అడుగడుగున శత్రుఘాటికి తట్టుకొనుచూ గమ్యస్థానము చేరినారు. జపానువారు ఈదళాన్ని పూర్తిగా నాశనముచేయవలెనని ప్రయత్నము చేసినారుగాని వ్యర్థమైనది.

ఇక అరకాన్ రంగములో మనసైన్యాలు మాంగ్డా-బుథిడాంగ్ రోడ్డుపైన తూర్పుసొరంగమును పట్టుకొన్నవి. యింకా దక్షిణమున మాయూకోడలవద్ద జయప్రదంగా ముందుకుసాగుచున్నవి. కలదాన్‌వద్ద ఆఫ్రికాదళాలు శత్రువులను నిర్జించి చాలా నష్టపరిచినవి.

కచార్, మణిపూరులపై విమానదాడి

ఏప్రిల్ 3వ తేదీన కొన్ని జపానువిమానములువచ్చి కచ్చార్, మణిపూర్ ప్రదేశాలపై బాంబులనువేసినవి. బాంబులు చాలా తక్కువగానే వేయబడెను. అవికూడా కొన్నిగుడిసెలపై పడెను. నష్టమేమి అధికముగాలేదు ప్రజలధైర్యము చెడలేదు. మణిపూర్ ప్రదేశాలలోనే మనకు శత్రువుకు పెద్ద యుద్ధములు జరుగనున్నవి గనుక ముందు యిట్టివిమానదాడులు ఎక్కువగా వచ్చును. వాటికన్నిటికి మనముతయారుగా యుండవలయునని ఒక ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

అంజియోవద్ద జర్మనుల పలాయనము

ఉన్నట్లుగానేయుండి జర్మనులు హఠాత్తుగా ౫వ దళము ముఖ్యస్థానాలపై భయంకరమైన షెల్లు దాడిచేయ నారంభించిరి. మిణాటూర్నో, మాసటేగా, రోటాండోవద్ద ఈయుద్ధమువాలా తీవ్రముగా జరిగెను. మిత్రమండలి సైన్యాలకు నష్టము చాలాస్వల్పముగా జరిగెను.

క్యాసినోవద్దకూడ యుయుపక్షములవారు ఢీకొనిరి. మిత్రమండలి సైన్యాలు జర్మను కూలాను దళములపైనను, క్యాసినోయందలి ముఖ్యప్రదేశాలపైనను, శతఘ్నులు ప్రయోగించబడినవి.

అంజియోవద్ద జర్మనులు రెండుదినముల క్రిందట కొన్నికొన్ని కరపత్రములను వెదజల్లివెళ్ళి, కారపెటో అనే ప్రదేశమువద్ద మిత్రమండలిదళాలను త్రోసుకొని వెళ్లుటకు ప్రయత్నము చేసినవిగాని ఆయువదళ సేనలువారిని చాలానష్టపరచి వెడలగొట్టినవి.

స్కాలా రష్యనుల వశమైనది

రుమేనియా ప్రదేశములలో మార్షల్ కోనేవ్ సైన్యాలు క్రొత్తగాకొనిరాబడిన జర్మనుబలాలతో మహాఘోరముగా యుద్ధము సాగించుచున్నవి టార్నపోల్ వద్దను, స్కాలావద్దను యున్నశత్రుశేషములను భరిమివేయుచు, స్కాలాతో సహా చెప్పు[illegible]ముఖ్యమైన ప్రదేశాలను రష్యనుసేనలు పట్టుకొన్నవి.

[illegible]వద్దకూడా రష్యనులు చాలాప్రదేశాలను పట్టుకొన్నారు. ఒడెస్సాలో ఎర్రసైన్యాలు విజృంభించి ఒకజిల్లా ముఖ్యస్థానాన్ని యింకా ౧౦౦ గ్రామాలను వశపరచుకొన్నవి.

జర్మనుసైన్యాలు విమానదళముల సహాయముతో ఒడెస్సాకు [illegible] మైళ్ళదూరములో వాన్యాడు నల్లసముద్రపురేవు పట్టణమును పట్టుకొన్నారు. ఇది చాలా ముఖ్యమైన రేవుస్థలము, బల్గేరియావారిది.

మార్షల్ జుకోవ్‌యొక్క సైన్యాలు పోలెండులోని ముఖ్యపట్టణమైన లోవ్‌కు 30 మైళ్ళదూరములో యున్నవి. హంగేరీకిని, పోలెండుకును మధ్యలోయున్న [illegible], [illegible] అనే రెండు ముఖ్యస్థలాలను పట్టుకొన్నట్లయితే రష్యావారికి పోలెండు ద్వారములు తెరువబడినట్లే. ఇతవరకప్పుడే రష్యను చిల్లరదళాలు పోలెండులోనికి ప్రవేశిస్తూయున్నవి.

టిటోకు అపజయము

పశ్చిమబాల్కనియాలో మార్షల్ టిటోసైన్యాలను జర్మనుల మోటారుదళములకు సంకులసమరము జరిగినది. జర్మనులు చాలా నష్టములను పొంది చూమికిడగ్రాడ్ అనే పట్టణమును వశపరచుకొనిరి. రష్యాసైన్యములకు గూడా చాలా నష్టము జరిగినది. యిచ్చటికి కొద్దిదూరములో టాగ్రివద్ద రష్యనుసైన్యములకు మందుగుండు సామానులు నష్టమై కొంజాలనంతన తుపాకిమడమలతో పోరుసాగించిరి.

ఫిన్లెండుపై రష్యను బాంబులు

రష్యా ఫిన్లెండులను సంధికొరకు మాట్లాడుచున్నారు గదా, ఇంతలో ఏమిపొరపాటో ఏమో, రష్యావారి 30 డైవ్‌బాంబర్లు ఫిన్లెండు యొక్క ముఖ్యమైన కామిక స్థానాలపై బాంబులను కోట్కా అనే పట్టణానికి, రేవుకు చాలా నష్టము కలుగజేసినవి. జననష్టముగూడా అయినదట.

శ్రీమతి సరోజినీదేవికి నేపాల్ మహారాణివిందు

నేపాల్ మహారాణి భక్తిదేవిగారు బొంబాయి తాజ్‌మహల్ హోటలులో శ్రీమతి సరోజినీ నాయుడుగారికొక విందును మొన్నటి బుధవారమునాడు సాగించిరి. అందులో అఖిలభారత మహిళామహాసభకు సంబంధించిన [illegible] [illegible] [illegible] [illegible] శ్రీమతి నాయుడుగారికి యిచ్చిరి.

ఆంధ్రభవననిధి

ఆత్రాఫుబల్దా బాగాయతుజిల్లాల,జిల్లాకమిటీ సమావేశము ౩ ఖుర్దాదునాడు కార్యదర్శిగారి గృహమున జరిగెను. ఈ దిగువ తీర్మానములు అంగీకరింపబడెను.

౧ ఆంధ్రభవన కమిటీఅధ్యక్షులగు శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డిగారు పంపిన (౫౨-౨) సంఖ్యగల [illegible] తేదినాటి లేఖ చదువబడి ప్రస్తుతము జిల్లాకమిటీలో మూడు వత్సరముల నుండి సభ్యులుయున్న మొత్తమునుండి జిల్లాకమిటీ పక్షమున ఆంధ్రభవన నిధికినిమిత్తము ౧౫౦౦ రూపాయలు [illegible] కమిటీకి కొంటంగవలెనని ఈకమిటీవారు తీర్మానించుచున్నారు.

౨ జిల్లా కమిటీనిధినుండి ౧౫౦౦ రూపాయల మొత్తము ఫిక్సుడు డిపాజిటుగా శ్రీకొండా వెంకటరంగారెడ్డిగారి పేర [illegible] బ్యాంకులో మొత్తమును ఆంధ్రభవన కమిటీ కోశాధ్యక్షులగు శ్రీ [illegible] [illegible] [illegible] ఆధికారము ఈ కమిటీ [illegible].

౩ పదకొండవ మహాసభ సందర్భమున నల్లగొండజిల్లా ఆహ్వాన సంఘమువారి పక్షమున చేయబడిన విజ్ఞప్తి శ్రద్ధతో చదువబడినది. మహాసభకగు (౧౨౦౦౧) ఖర్చులో రూపాయలు అంచనాలో ౫౦౦౦ రూపాయలు ఇతరజిల్లాలవారు ఇవ్వవలెనని కోరబడినది. నియమావళిప్రకారము మహాసభానంతరము ఆహ్వానసంఘములో మిగిలిన డబ్బులో [illegible] చిన్నచిన్న కలుగునా, ఆయా జిల్లాలలో జరుగు ఆంధ్రోద్యమ వ్యయము [illegible] ఆయాజిల్లాలలోనే వసూలుచేయుటకు సమాజము మైనస్థలా హస్తగిరియను [illegible] తెలంగాణా అంతట నల్లగొండ జిల్లాలలో జరుగు మహాసభకొరకు వసూలుచేయుటను అంగీకరించేము. ఇతరజిల్లాలలో ఎవరి పర్యవేక్షణక్రింద వసూలు చేయబడును? వసూలు చేయువారు ఎవరు? చేసినవారు ఎవరికి బాధ్యులు? లెక్కలు ఎవరికి వప్పచెప్పుదురు? అను మొదలగు విషయములుగాక ప్రజలలో అనుమానము అసంతృప్తికలిగి అన్నిజిల్లాలయందును ప్రత్యేకముగా ఈజిల్లాయందును అన్యథా వాటిల్లును. ఈకమిటీవారు అంగీకరిస్తాము ఈవిషయ దృష్టిమున ఈజిల్లాయందు విరాళములెన్నడు పోగుచేయ గూడదని నల్లగొండజిల్లా కమిటీవారిని కోరుచున్నాము.

౪ [illegible] ఆంధ్రసారస్వత పరిషత్తు కార్యదర్శిగారి [illegible] తేదినాటి జిల్లాకమిటీ అధ్యక్షులపేర వ్రాసినవిజ్ఞప్తి చదువబడినది. ప్రస్తుతము జిల్లాకమిటీ నిధినుండి దానముచేయుటకు వీలులేనందున కమిటీవారు తీర్మానించుచున్నారు.

౫ ప్రతినిధుల సభకు జిల్లాకమిటీ ఎన్నికల కొరకు [illegible] హైద్రాబాదు [illegible] శ్రీయుత [illegible] గృహములో ౧౫-౭-౪౩ యుద్ధవారము [illegible] గంటలకు జరుపుటకు ఈకమిటీ వారు తీర్మానించుచున్నారు

కే. వెంకటరెడ్డి
కార్యదర్శి

దొంగతో పోలీసు వారి కుమ్మక్కా?

[illegible]

ఓరుగల్లు సంఘము యెన్నికలు

(౫-౪-౫౪౩)వ ఏప్రిల్ ఆదివారంసాయంకాలము [illegible] వరంగల్ సంఘజరుగును. పురసంఘప్రాథమిక సభ్యులెల్లరు [illegible] పాల్గొనవలెను

అఫ్‌జల్‌గంజు వంతెన దారి బంద్

అఫ్జల్ గంజివంతెన రోడ్డు బాగుచేయుచున్నందున ౭ ఖుర్దాద్ ౧౩౫౩ఫ. పని పూర్తి అయ్యేటంత వరకు ఆ రోడ్డు అన్నిరకాల రాకపోకలకు బంధు ఉంటుంది. అప్పటిదాకా ముస్లింజంగు వంతెన మీదుగా రాకపోకలు జరుపుకొన వలెను.

గోలకొండపత్రిక

తారణ సం॥ చైత్ర శు॥ ౧౦ సోమవారము

బాబెహాంకూమతు రజతోత్సవము.

హైదరాబాదు ప్రభుత్వము ప్రథమములో మ. ఘ. వ. నిజాం ప్రభువుగారిలోనే కేంద్రీకరింపబడియున్నదని అయ్యంగారు కమిటీవారు వ్రాసినారు. మన అనుభవములో కూడా అదే కనిపించుచున్నది. శ్రీ ప్రభువుగారి అధీనములో బాబెహాంకూమతు కలదు. బాబెహాంకూమతు శబ్దార్థము అధికార ద్వారము అని యగును. దానినే యింగ్లీషులో క్యాబినెట్ కౌన్సిలు అందురు. అందు వివిధ శాఖల మంత్రులు సభ్యులై యుండుటచేత మనము తెనుగులో మంత్రిసభ అని యంటున్నాము.

ఇంగ్లీషు పార్లమెంటులో క్యాబినెటు కౌన్సిలు అనే సభ కలదు. దానిని ప్రధానమంత్రి ఏర్పాటుచేసుకొంటాడు. ప్రధానమంత్రిని పార్లమెంటులోని అత్యధిక సంఖ్యగల పార్టీనుండి ఎన్నుకొంటారు. ప్రధానమంత్రియు అట్టిపెద్ద పార్టీనుండియే విశేషముగా తన మంత్రులను నియమించుకొంటాడు. పార్టీ ప్రాబల్యము తనకున్నంత కాలము ఆ మంత్రివర్గము కూడా ఉంటుంది. ఏదైనా సర్కారీ శాసనముపై పార్లమెంటులో ఎక్కువ మందివ్యతిరేక ఛందకములు నిచ్చినచో అది మంత్రివర్గముపై విశ్వాసరాహిత్యముగా నిర్ణయించుకొని మంత్రివర్గము రాజీనామా పెట్టును-క్రొత్త ఎన్నికలు జరుగును అది. అక్కడి క్యాబినెటు కౌన్సిలు కథ అక్కడి బాబెహాంకూమతు అట్లుంటుంది.

దాన్ని చూచి నకలుగా హిందూస్థానములోని గవర్నుల మంత్రిసభలను సిద్ధము చేసినారు. ఆ మంత్రిసభలున్నా ఉన్నామంటే ఉన్నాము అనేరీతిగా ఏదోయొకరీతి నకలుగానే కొన్నాళ్ళు పని చేసిన తర్వాత కాంగ్రెసువర్గము తోపాటుకొన్ని సూబాలలో లయిమాయమయ్యెను. తక్కినవాటిలో జోహుకుం అంటూ పనిచేస్తున్నవి ఆ బాబెహాంకూమతులు.

పైపార్లమెంటు బాబెహాంకూమతున్నూ బ్రిటిషిండియా సూబాల బాహాంకూమతులకున్నూ ఏపోలికలున్నూ లేకుండా మన బాబెహాంకూమతు ఏర్పడింది.

మన బాబెహాంకూమతునకు ౨౫ ఏండ్లునిండిపోయినందున దాని రజతోత్సవము చేయనున్నారనియు యుద్ధమే లేకపోతే చాలాదర్జాగా చేసేవారనియు అది దాపురించినందున చాలా చల్లగా నెమ్మదిగా చేస్తారనియు ఆ సభవారు ఆసందర్భములో శ్రీ మ. ఘ. వ. నిజాం ప్రభువుగారియెడ తమ అచంచలభక్తిని ప్రకటించెదరనియు శ్రీవారును శ్రీముఖ శ్రీభాషణమును వారికి వినిపింతురనియు ఉర్దూపత్రికలలో ఇటీవల ఒక వార్తను ప్రకటించిరి. అందుపై మాకున్నూ బాబెహాంకూమతుచరిత్రను ప్రజలకు వినిపించు కుతూహలము కలిగెను.

శ్రీ శ. ౧౯౧౯లో ఖానూన్ ముబారక్ అను ఫర్మాను అనే సమాసయుక్తమగు ఒక దివ్యశాసన మేర్పడెను. దానిననుసరించి క్యాబినెటు కౌన్సిలు అను పేరుతో సత ఘ. వ. నిజాముగారి కాలములో మంత్రిసభ యేర్పాటయ్యెను. అది అట్లాగుతూ ఉండగా మ. ఘ. వ. నవాబు నిజాం పాదుషాగారు మధ్యకాలములో మంత్రిసభ అవసరమును తీసివేసి తామే స్వయంరాజా స్వయంమంత్రిగా రాజ్యభారము వహించిరి. కాని ఆభారం అత్యధికమని ౫ ఏండ్ల తరువాత ౧౯౧౯ నవంబరు ౨౪ ఫసలీనాడు ఈ బాబెహాంకూమతును స్థాపించిరి. ఈ లెక్క ప్రకారమే ఇప్పుడు దీనికి ౨౫ ఏండ్లు నిండినవి. దీనిలో ౮ మంది మంత్రులుండునట్లును వారిలో ఒకరు ప్రధానమంత్రిగా నుండునట్లును ఏర్పాటు చేసిరి. ఈ బాబెహాంకూమతు సభ వారమున కొకమారు జరుగును. అధిక సంఖ్యాకుల అభిప్రాయము నెగ్గును. అట్టినిర్ణయమును వారు శ్రీ ప్రభువుగారి అనుమతికై పంపుదురు. శ్రీవారు దానిననుమతించిననే అది శాసనరూపము దాల్చును లేదా వారు దానిని నిరాకరించి ఎత్తివేయవచ్చును. బాబెహాంకూమతువారు ఉన్నతోద్యోగుల నియమింతురు. భూమి పన్నులు హెచ్చుతగ్గు చేయుదురు, మురాఫాలను (అపీళ్ళను) విందురు. గష్తీలు (సర్క్యులర్లు) చేయుదురు. "విద్య, ఆరోగ్యము, ఆర్థికము, వ్యాపారము, పరిశ్రమలు, బాటలు రైల్లు, మున్నగు వాని వృద్ధికై వారు పాటుపడుదురు" రాష్ట్రములోని కచ్చేరీలన్నియు ఆరు శాఖలుగా విభజింపబడినవి. ఒక్కొక్క శాఖకొకమంత్రి యుండును. వీరందరును ప్రధానమంత్రియు కలసిన అది బాబెహాంకూమతు అని అనిపించుకొనును.

ఈ ౨౫ ఏండ్లలో ఈ బాబెహాంకూమతు స్వరూపములో మార్పులు కలుగలేదు. శాసనసభ అనునదొకటి కలదు. అది ప్రజలకు సంబంధించినది కాదు. అందు శాసనాలు కావింపబడును. అవిచాలక బాబెహాంకూమతువారు శాసనసభను విచారించకయే తామే శాసనాలు చేసి మ. ఘ. వ. నిజాంగారి సంతకాన్ని పొంది శాసించుచుందురు. మంత్రులందరిని మ.ఘ.వ. నిజాం ప్రభువుగారే నియమింతురు.

నేటివరకు హైదరాబాదు మంత్రివర్గము జాగీర్దారీవర్గముగా ఉంటూవచ్చినది. విశేషముగా అందు నవాబులే మంత్రులుగా నుందురు. ఒక రాజాకూడా అందుండును. ఒకరిద్దరు ఇంగ్లీషువారుందురు. ఒకరిద్దరు బ్రిటిషిండియానుండి పిలిపింపబడినవారుందురు, కాని ముల్కీ ప్రజాబాహుళ్యమునుండి నేటివరకెవ్వరున్నూ మంత్రిగా నియుక్తులైనట్లు కానరాలేదు సాధారణప్రజల ప్రతినిధులు మంత్రులై తేవారు ముల్కీలుగా నుండినవారైతే వారికిన్ని ప్రజలకున్నూ ఒక కట్టింపు యేర్పడి ప్రభుత్వానికి ప్రజల ఆశయాలు స్పష్టమగుచూ ఉండగలవు-

హైదరాబాదునూతన రాజ్యాంగసంస్కరణములలో ఒకరిద్దరిని యెన్నుకొనైనా పనిబడితే నేనే రాజా నవాబు వర్గాలను డికాక తదితరులనుండి అవసరమైనప్పుడు నియమించుకొందును అని మ. ఘ. వ. నిజాంగారు నూత్న భావిసంస్కరణములను ప్రకటించినప్పుడు తెలిపియుండిరి- దాన్ని బట్టికూడా ఇంతవరకు ప్రజాసామాన్యమునుండి ప్రజా ప్రతినిధులు మంత్రులు కాలేదని స్పష్టమగుచున్నది. అష్టదిగ్గజాలలో ఒక పల్లెగజ మొండి యేమి చేయగలదు? ఆ పల్లెగజము కూడా అంకుశానికి లోబడునట్టిదిగాను పసందైనదిగాను ఉండినకదా నియామకమగును!

బ్రిటిషిండియాలో ౧౯౩౫ శాసనం ప్రవేశపెట్టిన కాలములో స్వదేశీసంస్థానాలలో తీవ్రసంచలనము కలిగెను. అప్పుడు హైదరాబాదు రాష్ట్రము కూడా కాస్త తూగెను. ఆసందర్భమున ప్రజానాయకులు ఈరాష్ట్రానికి ప్రజాప్రజాప్రాతినిధ్య ప్రభుత్వముండవలెనని ఆందోళనము చేసిరి. దానిలో ముసల్మానులు మాత్రము చేరలేదు. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంఘమువారు అసల్ మలిక్ అహంరాజా అను సిద్ధాంతమును ప్రతిముస్లిముచేత అనిపించిరి. ఈరెంటిని ఒకేకర్రతో ప్రభుత్వమువారు మోదిరెంటిని పండబెట్టిరి. అట్టి ప్రజా ప్రాతినిధ్యము మేము సుతరాం ఒప్పుకోనేఒప్పుకోము. ఇటు అసల్ మలిక్ సిద్ధాంతసిద్ధాన్నాన్ని కూడా మేము ఒప్పుకోము అని ప్రభుత్వమువారు ప్రకటించిరి. ఇప్పుడు ఆందోళనలు చల్లబడినవి.

బాబెహాంకూమతు ఎప్పటివలెనే విభ్రాజమానముగా ఉన్నది. ఈ యుద్ధకాలములో మార్పు కాగునని నమ్ముటకష్టము. అయినా కాని ఒక హిందువును ఒక ముసల్మానుని రాజా నవాబుల నుండి కాక యితరవర్గాలనుండి తీసుకొంటారని వదంతులున్నవి కదా తీసుకొంటే తీసుకోవచ్చును లేదా అదివట్టి వదంతిగానే ఉండిపోవచ్చును. తీసుకొనకుంటే ప్రభుత్వకోశానికి ద్రవ్యనష్టముండదు. తీసుకుంటే ఎక్కువ జీతాలిచ్చుటచే ఎక్కువ ద్రవ్యనష్టమగును- అంతకు మించినమార్పు కానరాదు. ఎందుకంటే ప్రభుత్వానికి పసందైనవారే కదా నియుక్తులగుదురు. వారు ప్రజలకున్నూ పసందైనవారని ఎవరనగలరు! ఏదిఏట్లున్నా బాబెహాంకూమతును ౨౫ ఏండ్లు నిండినందుకున్నూ ద్వితీయాశ్రమములో ప్రవేశించినందులకున్నూ సుఖముగా దీర్ఘాయుష్మంతముగా వర్ధిల్లుగాక అని మాటలకు పేదరికము లేకుండా నోటినిండుగా ఆశీర్వదించుచున్నాము.

హఠయోగికి డబల్ శిక్ష

హఠయోగి శ్యామలాల్ పేరు పెట్టుకొని మోసము చేయుచున్న చక్రపాణిశెట్టి అనే ఆతనికి క్రింది కోర్టులో ౨ సంవత్సరాల కఠినశిక్షవిధించబడెను, ఆతను హైకోర్టుకు అపీలుచేసుకొన్నాడు, హైకోర్టున్యాయమూర్తులు సావధానంగా కేసునువిని క్రింది కోర్టువారి పొరపాటును సవరించుచూ ఆ కఠిన శిక్షను నాల్గు సంవత్సరాలు చేశారు,

ఈ యోగిపుంగవుడు తాను బ్రాహ్మణుడనని అకస్మత్తు పట్టభద్రుడనని, తన యోగశక్తి చేత అద్భుతములు చేయగలనని చెప్పుకొని, మద్రాసు హైకోర్టునందలి ఒక గుమాస్తాను, తిరుపతియందలి వారిస్వగృహమునందున్న బంగారునిధిని తీసియిచ్చెదనని మోసగించి మరియు పది వేల రూపాయిల వరకు నష్టపరిచినాడట,

రైల్వేలకు నష్టము

కరాచీ, బొంబాయిల నుండి అమెరికా వారి సైన్యాలను మందుగుండుసామానులకు, తీసుకొని వెళ్ళేటందుకు స్పెషల్ రైల్వేకు సుమారు ఒక కోటి రూపాయిలు ఖర్చైనవి, ఈఖర్చులను వసూలు చేయుటానికి సరియైన పద్ధతుల వలంబింపబడలేదు. ఉన్నవిషయాన్ని విమర్శించటానికి సర్ జియావుద్దీన్ అహమద్ గారు అసెంబ్లీలో ప్రతిపాదించిరి. యుద్ధరవాణాసభ్యుడు యీ చార్జీలలో సగముమాత్రము వసూలైనట్లు లెక్కలు సరిచేయబడినవనియు మిగతసగము విషయము ఆర్థికకమిషనర్ తో విచారణ జరుగుచున్నదని వివరించిరి. ఈతప్పును కనిపెట్టిన ఉద్యోగిని ఉద్యోగమునుండి తొలగించినారట కదా?' అని జియావుద్దీన్ గారు ప్రశ్నించిరి. 'లేదండీ' అని రవాణా సభ్యుని జవాబు, "అయితే ఆయన మార్పుచేయబడినాడా" "చేయబడ్డాడు కాని దీనితో ఏమీ సంబంధము లేదా మార్పుకు" అని సమాధానము ప్రతిపాదన త్రోసి వేయబడినది,

పంచాంగాలు

వరంగల్ రంగంపేటలో పెద్దిరాజువారు తారణనామ సంవత్సర పంచాంగం ప్రకటించినారు, దానికి మూడణాలే వెల టపాఖర్చులు తగుల వచ్చును. అడిగినవారికి ఉచితంగా దాన్ని పంపుతారు, ఈ పంచాంగముద్రణకు సహాయపడినవారిలో పాలూరపు వెంకటరమణయ్య శాస్త్రిగారు పంచాంగకర్తలు శ్రీ అనుమాండ్లగంటి వెంకటాచార్యులుగారు ఈ పంచాంగం ఇతర పంచాంగాలవలె బాగానున్నది. సంతోషించుచు వారిని ప్రశంసించుచున్నాము.

ఈ సందర్భములో తెనుగుదేశములో తెనుగులిపిలో ప్రకటించే పంచాంగకర్తలకందరికిన్ని కొన్ని సూచనలు చేస్తున్నాము పంచాంగపద్ధతి మారిపోవలెను. అంతా సంస్కృతంలో వ్రాస్తారు. ఎవ్వరు చదువుకొంటారు, పురోహితులు మాత్రమే. ఎవరైనా కొనుక్కొంటే పెట్టుకుంటే వారికి అర్థము కాదు. పురోహితుడు వచ్చి చెప్పేవరకు వారికందలి రహస్యాలు తెలియవు. జ్యోతిశ్శాస్త్రములో ప్రవేశములేని వారికే బహుకష్టము, మంచిసంస్కృత పండితులకైనా జ్యోతిశ్శాస్త్రము తెలియనిది పంచాంగాలను అర్థము చేసుకోలేరు. సంస్కృతములో వ్రాయకుంటే పాండిత్యం లేదనుకొంటారని గుణకారులు భయపడనక్కరలేదు. పాండిత్యమున్న వానికి భయమెక్కడిది? తెనుగువారికొరకు వ్రాస్తే అంతా తెనుగులో ఉండవలెను. తిథి అంతా తెనుగులో వ్రాయవలెను. పంచాంగాన్ని అర్థము చేసుకొను పద్ధతిని బాగా వ్రాయవలెను. ప్రతిదిన గతి తమలో ఉన్నయు సంకేతాలు వ్రాస్తారు. వాటికేమి అర్థము. అవెట్లు పురోహితుని సహాయములేకుండా చదువనేర్చిన వారంతా అర్థము చేసుకొనగలుగుతారో అట్లా వ్రాయవలెను అనగా సంకేతాలకు అర్థము వివరణపీఠికలో వ్రాయవలెను. కీ. శే. శా. వె. లక్ష్మణరావుగారు పంచాంగంపై వ్యాసమును వ్రాసియుండిరి. అది లక్ష్మణరాయ వ్యాసావళిలో ముద్రించినారు, దానిని మొదలు పంచాంగకర్తలంతా చదువుకోవలెను. లేదా పంచాంగకర్తలు ఆ వ్యాసాన్ని తమపంచాంగాలలో ముద్రించి అటుపై తమకుతోచిన విశేషాలు కూడా వేరే వ్రాయుట మంచిది. రైతులకు వర్షయోగాల ముచ్చట్లున్నూ ధాన్యాలధరల ముచ్చట్లున్నూ చాలా ప్రధానం వాటిని ప్రత్యేక ప్రకరణముగా పీఠికలో ప్రకటించవలెను. మృగశిరనుండి శిశిరాంతమువరకు ఏయేకార్తెలలో ఏయేదినాలలో వర్షాలు పడునో తెలుపవలెను ఇవి నమ్మకముగా ఉండునట్లుగా ఎవరుగుణించి వ్రాయుదురో వారిపంచాంగానికే యెక్కువ విలువయుండును. పంచాంగకర్తలు తాము వ్రాసినవర్షయోగాలు తమ ప్రాంతాలలో అనగా చుట్టూ ౧౦౦ మైళ్ళదూరమైనా వాటికి వచ్చినట్లు ముందు సంవత్సరలో నిరూపించి అందరిని మెప్పించవలెను. ధాన్యం ధరలు కూడా అట్లే వ్రాయవలెను. ఆ విధంగా వ్రాయలేకుంటే ఆ విషయాన్ని వదలుకోవలెను. కాని ఊరకనే అంచనాలు కట్టరాదు. దేశమందు జనులలో పంచాంగాలవిశ్వాసం సడిపోతున్నది. కారణమేమనగా పంచాంగాలలో వ్రాసినట్లుగా వర్షయోగాలు వచ్చుటలేదు. కుంభవర్షము అన్ని దేశాలలో కన్నిటి చుక్కలుతప్ప రైతులకు మరేమియు లభించదు. వర్షము రాదు అన్న నాడు ధారాపాతముగా వచ్చును. మరియు ఇన్నితూములవర్షము అని వ్రాస్తారు. నిజామురాష్ట్రములో పరె తూకమా లేక కొలతనా? ఇప్పుడు అంగుళాలపరిమాణమే అందరికిన్ని అర్థమగును తూములకొలత కొలత అర్థంకాదు ఆ నివరణ తెలుపవలెను, కందాయఫలం అంటారు. అదేమిటో? వ్యయం ౭ ఆదాయం ౧౭ సస్యవృద్ధి ౭ శస్యనాశ ౩ అని వ్రాస్తారు, దీనిలోఅర్థము. ఎన్నిపాళ్ళపైకి ఈ పాళ్ళు, ధాతువృద్ధి ౧౭ అంటారు మూషకవృద్ధి ౧౩ అంటారు. ఇవెట్లు గుణించినారు. తెలుపవలెను జనులకు పెండ్లిండ్లకు ప్రయాణాలకు శుభకర్మలకు మంచిదినాలు కావలెను అవన్నీ పేరుగా వ్రాయవలెను. గురుమౌఢ్యం శుక్రమౌఢ్యం అంటారు, అంటే యేమి ఏనాటి యేకాలమునుండి యేతేదివరకు మౌఢ్యమో వ్రాయవలెను. ముఖ్యమగు పండుగలు ఏదినవచ్చునో కాటిపట్టికచేసుగా ఇయ్యవలెను. ఈ విధముగు వివరాలతో వ్రాస్తే అట్టి పంచాంగాలకు మరల గౌరవముండును. బ్రిటిషిండియాలో రైతుల పంచాంగం అని వ్యవసాయశాఖవారు ప్రకటించుతారు. వాటిని అక్కడి రైతులు అత్యధికముగా ఆదరించుతారు. మనరాష్ట్ర వ్యవసాయశాఖ వారిపని చేయకపోయినారు. ఆ పంచాంగపద్ధతిని కూడా మనపంచాంగకర్తలు చూచి తెలుసుకోవలెను. పంచాంగాలను ఇక ముందు పైవిధముగా ప్రకటించునట్లైతే ఎక్కువ ఆదరముండును అట్టి పంచాంగాలకు మేము సర్వవిధాల ఉచితప్రచారము చేసి సహాయపడుటకు సంసిద్ధులమని తెలుపుకొనుచున్నాము,

గాంధీజీపై నేరం రహస్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ ౫

ఢిల్లీశాసనసభలో కృష్ణమాచారిగారి ప్రశ్నకు సమాధానమిచ్చుచు, సర్ శాశీ థారక్ గారు, ౧౯౪౨ సంవత్సరపు ౩వ ఆగస్టున్న సమసరించి ౧౧౫ మంది కేంద్రప్రభుత్వమువారి ఆజ్ఞానుసరణము నిర్బంధింపబడిరని, రాష్ట్రీయప్రభుత్వముల వారిచే నిర్బంధింప బడినవారిని గురించి తమకేమి తెలియదని, పై ౧౧౫ మందిలో ౬౨ మందిని విడుదలపట్టి వచ్చినవని, అఖిలభారత కాంగ్రెసుకమిటీ సభ్యులనుగురించి తమకు ప్రత్యేకముగా ఏమీ తెలియదని చెప్పిరి.

ప్రశ్న: మహాత్మా గాంధిగారికిని కాంగ్రెసు కార్యకారిణీ సంఘము వారికిని యీ మాదిరి నోటీసులు జారీ చేయబడినవా?

జవాబు: అవును.

పత్రికలలో చాలావరకు యింకా ఆలోచనలోనే యున్నవని, అంతేగాక థారక్ గారి సమాధానము సంకష్టముంపబడిన నిర్బ్యాటిక్ ఖైదీలెవ్వరును విడుదలగావింప బడలేదు. ఈ విషయాలను పురస్కరించుకొని కృష్ణమాచారిగారు; మహాత్ముడు ఏమి జవాబిచ్చినారు?

సర్ శాశీ: ఈ విధమైన వివరాలు చెప్పేటందుకు నాకు వీలులేనందుకు విచారిస్తున్నాను.

సర్దార్ మంగల్ సింగ్: మహాత్మ గాంధిగారి కిచ్చిన నోటీసులోని విషయాలు తెలుపుతారా?

సర్ శాశీ: వీలులేదు.

ఈసందర్భములో లీడర్ పత్రికలో ౫ మార్చినాడు ప్రకటింపబడినవార్తను ఏప్రిల్ మొదట రిప్యూవారు పునరుద్ధరించి యిట్లు ప్రకటించినారు.

కొంతకాలం క్రిందట ఇండియా ప్రభుత్వము వారు గాంధీమహాత్మునికి ఆతన్ని యొందుకు నిర్బంధములో మూసిపెట్టినారో తెలుపుచూ ఒక నోటీసు పంపినారట, కాంగ్రెసు కమిటీవారు ప్రభుత్వ యుద్ధప్రయత్నాలను నాశనం చేయుటకై ఒక ప్రజోద్యమాన్ని నడిపించుటకై ఆయనను కోరినారని తెలిపినట. ఈ నేరానికి నిబంధనలలో బొంబాయి ప్రభుత్వానికి తెలుపుము అని అన్నారట.

గాంధీగారు జవాబిచ్చినారట. తనపై కావింపబడిన ఆరోపణ నిరాధారంఅన్నారు. ప్రజోద్యమాన్ని నడుపుటకు తనకధికారమిచ్చినాను, ముందుగా సంప్రతింపులతోనే తాను పూర్తిగా అభిలషించియుండెను. అది జరిగిన ఉద్యమమే అవసరముండేది కాదు ఏదిఏమైనా ఉద్యమాన్ని ప్రారంభించే అవకాశమే తనకు కలుగలేదు. యుద్ధప్రయత్నాలను నిరోధించినారన్నమాట అబద్ధం. యుద్ధానికి మేము బాగా సహాయం చేస్తామన్న అని కాంగ్రెసుచెప్పుతూనే ఉంది. ఈ సందర్భాలలో తనను నిర్బంధించి యుంచడం సంపూర్ణముగా అన్యాయం, కాబట్టి తననువదలిపెట్టనైనా వదలి వేయవలెను' లేదా విచారణఅయినా చేయవలెను అని గాంధీమహాత్ములు ప్రత్యుత్తర మిచ్చినారట;

అందుపై గాంధీగారికి ప్రభుత్వమువారు జపాన్ విష్యయా వారి అభియోగాన్ని జాత్రె ౧౯౪౨లో పునర్విమర్శ చేయగలమనియు వీలుంటే ఇండియా ప్రభుత్వముకోరితే ఆంతకుముందుగానే పునర్విమర్శ చేయుదుమనియు తెలిపినారట. మహాత్మా గాంధీగారు తనజవాబును చాలా కాగితాలనిండి వ్రాసి పంపినారట.

ప్రతిష్టంభనను అంతరించేటందుకు సప్రూగారి సూచనలు

లక్నో, ఏప్రిల్ ౩

భారత రాజకీయ పరిస్థితులు యిప్పుడున్నట్లుగానే అంతూహాంతూ లేకుండాయుంది. ప్రజలను ఆలోచనా నిమ్నులనుచేసి. వారిలోనిరాశా బీజములను వృద్ధిచేయుచూ కాలముగడుపుట ఉచితమా? ప్రజలలో విపరీతమైన ఆగ్రహము, నిరాశ ప్రబలినదంటే నాకనుమానము లేదు' ఈ పరిస్థితులలోనే యింకా సాగదీసుకొంటూ పోవటము భారతదేశానికే ఇంగ్లండుకుగూడా అనర్థదాయకమే.

కనుక యీ ప్రతిష్టంభనను తొలగించుటకు మూడుపద్ధతు లవలంభించాలి. అవేమిటంటే ౧ రాష్ట్రాలలో సత్వరముగా ఎన్నికలు జరిపి ప్రజామద్దతుగల ప్రభుత్వము ఏర్పాటుకావాలి. (౨) కేంద్రమందు జాతీయ ప్రభుత్వం నెలకొల్పబడాలి. (౩) మహాత్మా గాంధిగారిని కాంగ్రెసు నాయకులను నిర్బంధమునుండి విముక్తులను చేసి జాతీయమహాసభ సౌరదాంశి జరుపాలెనని సర్ తేజ్ బహదర్ సప్రూగారు నేటిసనముజరిగిన నిర్పాక్షిక సంఘసమావేశమునందు చెప్పిరి.

ఆంధ్రమహాసభ జాతీయ నాయకులకు విన్నపము

అయ్యా! జాతీయ నాయకులార మీరు ప్రస్తుతము ఆంధ్రమహాసభలోని మీ అధికారపదవులు విడుచుకొని నిర్ణయమును చదివి నామనస్సు చాల వ్యసనపడుచున్నది.

నిజాంరాష్ట్రాంధ్రులయొక్క సేవకు, వారిలో విశాలమైన కార్యక్రమము ద్వారా జాగృతి కలిగించుటకు స్థాపింపబడి యింతదనుక జాతీయ ఆశయములకే లక్ష్యమందియుంచి నిరంతరము ప్రజా సేవచేయుచు వారిని ఆపత్తులనుండి అనేకమయిన కష్టములనుండి తప్పించుచువచ్చిన యీ మహాసభనుండి తొలిపోవడము దుఃఖకరముకాదా! మీరు మహాసభ సూత్రములు యెవరి చేతులో యుంచుచున్నారో [illegible] వారియొక్క చరిత్రయున్ను వారి కార్యములున్ను నాలాంటి యువకులకందరికి అవిశ్వాసము కలదు. మీరు యిప్పుడు కమ్యూనిస్టుల ఆసక్తులకు తెరదీసి వారికి అధికారసూత్రాలు యిచ్చినట్టయితే యీసభ కొద్దిరోజులలోనే శిథిలమవునని, తోచుచున్నది.

కమ్యూనిస్టులెవరు? వీరి భావాలేమిటి? యివన్నియు శోధించి చూచితే మన భారతీయసభ్యతకు వ్యతిరేకమైనవని తోచకఁడు. కాలము మారినది కాలానుగుణ్యంగ విచారాలుగూడ మారుతున్నాయి. యిది సహజమే. కమ్యూనిస్టులభావాలు ప్రపంచములోని పశ్చిమాలనుండి వచ్చినవి. రానియ్యండి! యీ విచారాలకుగూడ మనము స్వాగతం అందిస్తాం! యింకా ప్రపంచములోని మూలమూలలనుండి వచ్చే నవవిచారములను, మానవకల్యాణకరమయిన విచారములనుగూడ కూపస్థ మండూకవృత్తినివదిలి ఆహ్వానింతాము, కానియీ నవవిచారములను మనలో చేర్చుకునే అప్పుడు అవి మన భారతీయ సభ్యతకు సహాయకారిగ యుండాలి. యీ భారతీయ సభ్యతనే నష్టపరుచటానికి పూనుకొంటాయనిభావించవలయును. ఆలోచించవలయును. యేది మన భారతీయసభ్యతకు సహాయకరమో దానినేమనము స్వీకరించవలయును. ప్రస్తుత కమ్యూనిస్టు సభ్యత మన భారతీయసభ్యతకు సహాయము కాదని అది మనపాలిటి పెనుభూతముయియున్నదని పరాసరి యింతవరకు వారి అనుభవమునుబట్టి వారిచర్యలనుబట్టి విదితమగుచున్నది. బ్రిటీషు యిండియాలో వీరు చేసినచర్యలు భారతజాతికంతను తెలిసియేయున్నవి. భారతీయ సంగ్రామములో జాతీయపక్షమున నిలువగలిగిన జాతీయభావములను విపరీతంగ ప్రచారము చేయబూనినవారు వీరే, యిలాంటివారు ఆంధ్రమహాసభను రెండ్లు అభివృద్ధి పరచగలరు? వీరు ప్రజలయొక్క నిష్కామసేవ చేయగలుగుదురా? ఒకటిమాత్రము కాగలదు! మహాసభయొక్క రూపాంతరము; ఇప్పుడు మహాసభయందే జాతీయభావాలు నష్టమయి, విభాజక కార్యక్రమమునంటు గలిపి మీరు యింతవరకు చేసిన సేవకూడ రూపుమాసిపోవును. కమ్యూనిస్టులు మీపైయిన యేలాటి నేరములు మోపిన, మీ విరుద్ధంగ యెంత అసత్యప్రచారము చేసిన దీనికిమీరు జరుగవలసినదిలేదు. వారియొక్క నీచచర్యలను తీవ్రముగఖండించుచు జనులకు నిజపరిస్థితులను తెలుపుచుండే చాలును. కమ్యూనిస్టులకు అధికారసూత్రములు స్వీకరించటానికి సందిచ్చినట్టుఅయితే మెల్లమెల్లగా వారికశక్తి పెరిగి బలపడును. అన్నికథలయిన అధికారసూత్రాలు వారిహస్తములోనే చిక్కిపోవును. అందుకని యిప్పటినుండి వారికి యేలాటి ప్రాధాన్యత యియ్యగూడదు. వారుమా మీదపెట్టే నేరములను యెల్లప్పుడున్ను తీవ్రముగ ఖండించుచునే యుండాలి.

అయ్యా! ఆంధ్రమహాసభమనుకుంచిన శాశ్వతమీపయిన యెంతయోకలను. రైతులయొక్క సేవచేయుచు వారిని పటేలుపట్వారీల బాధలనుండి తప్పించేభారము, వారిని నాగరికులుగ చేసేబాధ్యత మీపయినకే గలదు. యీబాధ్యతలను అటుయుంచికొని మహాసభలోనుండి వెళ్ళిపోరని నమ్ముచున్నాను.

[ఇది షోలాపూరునుండి ఒక ఆంధ్రునిచే వ్రాయబడినది, గో. ప.]

డోర్నకల్లుసభ — ఇంకా అనుమతిలేదు

(ఓ. వి.)

డోర్నకల్లులో సెలదినాలక్రిందట తాలూకా ఆంధ్రసభను చేయదలచి అధికారులకు తెలిపియుండిరి. నేటివరకు సెలవుదొరకలేదు.

ఇది యిట్లుండగా ఇచ్చటి కార్యకర్తలు బెజవాడలో కొన్ని కాగితములు ముద్రింపజేసి తెప్పించినారు. మంత్రమువారు ఆపొర్తప్పులు జప్తీచేసుకొన్నారు. వాటిని విడిపించుకొనుటకై కార్యకర్తలు భగీరథ ప్రయత్నాలు చేయుచున్నారు. కాని ఇంతవరకువిజయము పొందలేదు.

ఎన్నికలు

౨౫-౫-౫౩ నాడు సూర్యాపేట ప్రాథమిక సభ్యుల సమావేశము జరిగినది [illegible] సభ్యులు వచ్చిరి. శ్రీ అమృతరెడ్డి అమరవాది వెంకటనర్సయ్యగారలు కమీషన్ వ్యాపారులు హమాలీలు గుమాస్తాలు మున్నగు వర్గాలవారు సమావేశమందు పాల్గొన్నారు. శ్రీయుతులు వదిరె రావిరెడ్డిగారిని అధ్యక్షులుగ, దంతాలశ్రీరాములుగారిని ఉపాధ్యక్షులుగను రాఘవేంద్రరావు బి. ధర్మభిక్షంగారలు కార్యదర్శి సహాయకార్యదర్శులుగ కడిమల్ల అప్పయ్యగారు కోశాధిపతిగ ఎన్నుకొనబడిరి.

... ...

౩-౮-౫౪ తేదిన ఖమ్మంతాలూకాలోని బీరవెల్లి గ్రామ ఆంధ్రమహాసభ ప్రాథమిక సభ్యులు సమావేశమై కార్యవర్గ ఎన్నుకొనిరి.

... ...

౮-౮-౫౪ తేదీ మంగళవారమునాడు ఖమ్మం తాలూకాలోని అప్పగౌడు గ్రామ ఆంధ్రమహాసభ ప్రాథమికసభ్యులు బొడ్డపల్లి పట్టయ్యగారి తాత్కాలిక అధ్యక్షతన సమావేశమై కార్యవర్గమును ఎన్నుకొనబడెను.

... ...

మరియు ఖమ్మములోని చిర్నోములు నారాయణపురం రామన్నపేట గ్రామాలలోనుగ్రామ సమితుల ఎన్నికలు జరిగెను. ఇదికాక నేలకొండపల్లిలోను పాలేరు పాతిర్లపట్టికలోనుగ్రామ కమిటీ ఎన్నికలు జరిగినవి.

... ...

అక్కట్ల రామచంద్రారెడ్డిగారి యాజమాన్యమున జనగామ తాలూకా ఆంధ్రమహాసభకు నేటి ఎన్నికలు జరిగినవి.

ఏప్రేల్ ౩ తేది శ్రీకృష్ణ దేవరాయల ఆంధ్రభాషానిలయములో ఆంధ్రయువతీ మండలివారి శ్రీరామనవమి సమావేశము జరిగెను శ్రీమతి రంగనాయకమ్మ గారుఅధ్యక్షతవహించిరి. శ్రీమతి బాయమ్మగారు ఆ మెనుఅకలీదప్పులు లేవనియు నివేదించు, వా రిరికి ఆదేశము ఇచ్చినాడనియు వారుఆసందేశమును శ్రీనిజాంప్రభువు వారికిని తెలిపెంచు దీక్షయింపున్నారనియు చెప్పువారిని మాలాంకృతలనుజేసిరి తరువాత శ్రీవిప్పర్తి విశ్వేశ్వరావుగారు భారత అత్మ్యులు శివావతారము క్రమము గురించి సుదీర్ఘఉపన్యాసముచు కావించిరి.

శ్రీబాల క్రిష్ణనాయుడు గారు కామస్వయము గానరకోధన జేసిపెట్టిన మునల్ తరంగము ఆశ్యర్యకరముగా వాయించిరి, బాలికలు వివిధములైన నృత్యములు కోలాటము జరిగెను.

శ్రీపాలవంచ రాణిగారు పంపిన ప్రసాదము పానకము అందరికి సమర్పించిరి.

హమారీ బాత్

ప్యాసక్, పరాఖత్, నర్సు, సహారా, తాకనేక్, రాంరాజ్, హమారీబాత్, శకుంతలా, ఖానూన్, తగ్దీర్, శంకర పార్వతి మొదలయినవి వచ్చియున్నవి. యింతేకాక గ్రామఫోనులు, రేడియోల దురస్తీ చేయబడును. ఒకపర్యాయము దయచేసి వినండి. ప్రతి యింగ్లీషు నెల 1, 15 తేదీలలో ఆవాజు లేక లిజనర్లు గూడ మావద్దదొరకును

బి.జి. చిమల్గి

బారస్తా కింగ్కోటి, ఆబిడ్రోడ్డు-హైద్రాబాదు శాఖలు:- కేసరిబిల్డింగ్ నిజాంషాహిరోడ్ మరియుచౌరస్తా, గౌలిగూడ.

జె. వెల్లి

గోలకొండ పత్రిక సంపాదకులుగారికి

"ఆర్యా, వందనములు.

కరోడుగిరి నాయబునకు పంపుకొనిన దరఖాస్తు నకల్ మీకు ప్రకటనార్థము పంపున్నాను.

౧౧వ ఆంధ్రమహాసభ ఆహ్వానసంఘ కార్యముపైన ౩౦-౬-౫౩ తేదిరాత్రి రైలుబండిలో భువనగిరినుండి ఆలేరునకు వచ్చియుంటిని. కరోడిగిరి జవాను నావద్ద రెండు చిన్నట్రంకులు వుండగ చూపుమనగ చూపితిని అందు ఆహ్వానసంఘ సభ్యత్వ రసీదులు, విరాళముల రసీదులు కరపత్రములుండగ నన్ను అచ్చట ఆపియుంచెను. నావెంట స్త్రీలుకూడ వుండిరి. నేను కొంతసేపుతరి రాత్రి పదిగంటలైనందువల్ల అట్టికసీదులు, కరపత్రములు చూడుమని అంటిని దానిపై అరగంట ఆగవలసి వుంటుందని కరోడుగిరి జవాను అనెను. నాకు ఆగుటకు వీలులేదు. అట్టి ట్రంకును కరోడిగిరి యందే వుంచుము రేపు ఉదయము తిరిగి ఆలేరుకే రావలసియున్నది. దానిని చూపించెదనని అరగంటేకాదు రెండుగంటలవరకు నిన్నుచటనే ఆపియుంచెదనని ఆమర్యాదగ మాట్లాడెను. దానిపై నేను నీతో మాట్లాడిన లాభములేదు కరోడుగిరి నాకేదారుతో మాట్లాడెదను. అని అన్నను దెబ్బకొట్టుటకు పోటికివచ్చినటుల వాగెను. అంతలో నాకేదారు రాగ నేను సంగతులన్నిటిని చెప్పగ రెండు ట్రంకులలోగల బట్టలను వివిధసామానులను ఒక్కొకదానిని సోదాపరిశీలించుకొంది కరపత్రములను రసీదుపుస్తకములను సన్నిటిని చూచి రెండుకరపత్రములను తీసుకొని పోవచ్చునని అనెను. దానిపైనేను మునుముందు ఇట్టి కరోడిగిరి జవాను అమర్యాదగ మాట్లాడకుండ మందలించుమని కోరితిని. దానిపై ఆట్టిజవాను తాచుసామానవలెదని నాకేదారుయనుటనే తూలవాడెను యెవకో మాటలు అనెను. నేను నాకపూర్వము జవానును నీకేమియున్నావోఆకోపముపై అట్లనుచున్నాడు- అని నాకేదారు అనెను. కరోడిగిరి నాకాతు బాధ్యునిని కనుక నీవట్లుఅనుటు చాల విచారముగ నన్నదని అనగ నీవుచేయవలసినదేమిటో చేసుకో పో అని ఏమియు ఒట్టించుకోలేదు.

రామచంద్రారెడ్డి
ఆంధ్రమహాసభ ఆహ్వానసంఘ కార్యదర్శి

వాడండి

"సింప్లెక్సు"

వస్తువు

"చార్మినార్" బ్రాండు

GENUINE DOUBLEBOILED
SIMPLEX OIL MILLS CO
BOMBAY
LINSEED OIL

అన్నిచోట్ల అమ్మబడును—
డ్రాయింగ్ ఓ.సి. లిన్సీడ్ ఆయిల్, వర్నిచర్ పాలిష్ పెయింట్లు, వార్నిష్, డిస్టెంపర్ టర్పంటైన్ దొరకగలవు.

సోల్ ఏజెంట్లు—
నేషనల్ ట్రేడింగ్ ఏజెన్సీస్
61 జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు
పోస్టుబా. 1527

P. N. Publicity

చందాదారులకు సూచన

మా కార్యాలయమునకు ఫిర్యాదుతు ఉత్తరములు వ్రాసేవారు తమ చందా నంబరు లేక రూపాయిలు చెల్లించిన తేది తెలుపవలెను. అట్టివాటికే జవాబు వ్రాయనగును. మా జవాబు కోరువారు జవాబుకార్డుగాని స్టాంపులుగాని పంపినచో జవాబు వ్రాయబడును. తమ చిరునామాలు సరిగాను విడి విడిగాను వ్రాయవలెను.

ఇట్లు
మేనేజరు గోలకొండపత్రిక

డా. జె. సి. ఘోష్, ఎం. ఎ.
ఎఫ్, సి, ఎస్, (లండన్) ఎం, సి, ఎస్, (అమె)
ఆయుర్వేదశాస్త్రి, భాగల్పూర్ కాలేజీలో పూర్వము రసాయనిక శాస్త్రాచార్యులు

ప్రకటన

15-1-1944 నుండి శ్రీనివాస మెడికల్ అండ్ ఫార్మసీవర్క్సు, రేపల్లె (గుంటూరుజిల్లా) వారిని మద్రాసు రాజధానికంతకు దేశీయసంస్థానములతో సహా మాసోల్ ఏజంట్లుగా ఏర్పాటుచేసినామని సంతోషముతో తెలుపుచున్నాము.

కనుక, మా ప్రోత్సాహకులు, ఏజంట్లు, గ్రాహకులు, మా సోల్ ఏజంట్లకు యిదివరకుకంటె నధికముగా సహకారము చేయుదురుగాక యని కోరుచున్నాము

